# భారతీయ జనతా పార్టీ

(సెంట్రల్ ఆఫీస్)

11, అశోక్ రోడ్, న్యూ ఢిల్లీ – 110001

టెలిఫోన్ నెంబర్: 011-23005700; ఫాక్స్ : 011-23005787

తేదీ: జనవరి 30, 2014

## బీజేపి జాతీయ సంవాద్ధాత శ్రీ ప్రకాష్ జావదేకర్ గారి పత్రికా ప్రకటన

1. పాలసీ రేట్లను 0.25 శాతం పెంచాలనే భారతీయ రిజర్వు బ్యాంకు (అర్.బి.ఐ.) అకస్మాత్తు నిర్ణయం ధరలను తరగనివ్వదు, కానీ అది విఫలతకు తోడ్పది, ముందుకాలంలో ధరలు పెరిగేందుకు తోడ్పడుతుంది. యు.పి.ఎ. హయాములో బ్యాంకు రేటును, సి.ఆర్.ఆర్.ను, రిపో రేటును, రివర్సు రిపో రేట్లను చాలా సార్లు పెంచింది, కానీ వాటి ఫలితాలు మాత్రం దక్కలేదు. ధరల పెరుగుదలను నిరోదించేందుకు ప్రభుత్వం అనుసరించిన వ్యూహాలు వడ్డీ రేట్లను పెంచడం ద్వారా డిమాండును తగ్గించడం వరకే పనిచేశాయి.

   ఎన్.డి.ఎ. పదవిని వీడినప్పుడు బ్యాంకు రేటు, రిపో రెట్లు 6% ఉండేవి, వాటిని యు.పి.ఎ. ప్రభుత్వం 9% కు పెంచింది. అలా అది ఎక్కువ వడ్డీల విధానాన్ని ప్రారంభించి, ఎగుమతుల పరిశ్రమలను, నెలసరి చెల్లింపులు పెంచడం ద్వారా మధ్య తరగతి బాకీదారులను దెబ్బతీసింది. బాకీలపై ఎక్కువ వడ్డీ రెట్ల ప్రతికూల ప్రభావం వ్యవస్థలోని అన్నీ రంగాలపైనా పడుతుంది.

   యు.పి.ఎ. ప్రభుత్వం సరఫరాను సరళీకృతం చేసే విషయంలో ఎప్పుడూ సఫలం కాలేదు, అందువలన ధరల పెరుగుదలను అరికట్టలేక పోయింది. ***ఇది ముఖ్యంగా ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించేందుకు మన్మోహన్ సింగు, చిదంబరం గార్ల ఆలోచనాలోపం వలన తలెత్తిన సమస్య.***

2. రాయితీ ఎల్.పి.జి. సిలిండర్లను కుటుంబానికి సంవత్సరానికి 9 నుండి 12కు పెంచితే ప్రజలు ఉల్లాసం చెందుతారని కాంగ్రెస్ ప్రభుత్వం ఆశిస్తున్నది. కానీ దేశ ప్రజలు కాంగ్రెస్ ను అభినందించే పరిస్తితిలో లేరు. దానికి బదులుగా ప్రజలు ఒక ప్రశ్నను అడుగుతున్నారు, ఎల్.పి.జి. సిలిండర్లపై పరిమితిని మొదట్లో ఎవరు విధించారు? ధరలు ఆకాశాన్నంటుతున్న తరుణములో ఎల్.పి.జి. సిలిండర్లపై పరిమితిని పెట్టడమే ప్రజా వ్యతిరేక నిర్ణయం. యు.పి.ఎ. యొక్క ఈ చర్యను ప్రజలు మరువలేరు, క్షమించనూ లేరు. జులై 2012 వరకు ప్రతి కుటుంబం వారికి సరిపడే సిలిండర్లను రాయితీ ధరలకు కొనుగోలు చేసేవారు. ఆ సదుపాయాన్ని ఆగస్టు 2012 నుండి యు.పి.ఎ. ప్రభుత్వం తీసేసింది.

ఎన్.డి.ఎ. ప్రభుత్వం అధికారం విడిచే నాటికీ రాయితీ ఎల్.పి.జి. ధర రూ. 244 ఉండగా, ఇప్పుడది రూ. 415 కు దొరకుతూ ఉన్నది, కానీ బహిరంగ మార్కెట్టులో దాని ధర రూ. 1241. చాలా ప్రచారం వెలుగులో మొదలు పెట్టిన ప్రత్యక్షంగా లబ్ది బదిలీ (డి.బి.టి.) కుటుంబాలకింకా అందడంలేదు.

**(ఇంజినీర్ అరుణ్ కుమార్ జైస్)**

*ఆఫీసు సెక్రటరి*